నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | జనవరి 16, 2025 | www.navatelangana.com

ప్రభుత్వ పథకాలు..

షెడ్యూల్ ప్రకారం అమలు చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి,గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్దిదారులను ఎంపికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయా లని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ విజయే ందిర బోయి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తో కలిసి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ,ఇందిరమ్మ ఇండ్ల పథకాల లబ్దిదారుల ఎంపిక కు నేటి నుంచి ఈ నెల 20 వరకు నిర్వహించనున్న క్షేత్ర స్థాయి పరిశీలన,ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించనున్న గ్రామ సభలు నిర్వహణ ఏర్పాట్లు పై జిల్లా అధికారులు,మండల ప్రత్యేక అధికారులు ఎం.పీ.డీ. ఓ లు, తహసీల్దార్ లు,డీ.టీ.లు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.పీ. ఓ.లు, సీసీ.లు,గృహ నిర్మాణ డీ. ఈ.లు., ఏ. ఈ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26(గణతంత్ర దినోత్సవం న ప్రభుత్వం పేదల కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరో సా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించబోతోందని, ఇందుకు పకడ్బందీగా క్షేత్ర స్థాయి పరిశీలన,గ్రామ సభలు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.గ్రామ వార్డ్ స్థాయి టీమ్ లు ఏర్పాటు చేసినట్లు,. ఈ టీమ్ ల ద్వారా మండలం,మున్సిపాలిటీ వారీగా క్షేత్ర పరిశీలన కు తీసుకున్న చర్యల పై సమీక్షించి సూచనలు చేశారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలని అన్నారు.క్షేత్ర స్థాయి పరిశీలన లో ప్రభుత్వ నిబంధనల ననుసరించి ఎంపిక చేసిన అర్హులైన ముసాయిదా జాబితా ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ,వార్డ్ సభలలో చదివి వినిపించి అర్హుల జాబితా తయారు చేయాలని ,గ్రామ సభలలో అభ్యంతరాలు ఉంటే స్వీకరించి 10 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ నెల 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామసభలలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామం చేయాలని చెప్పారు. రైతు భరోసా సహాయం ఎకరాకు రూ.12 వేలు పెంచబడిందని,రెండు విడతలుగా 6000 రూ.లు చొప్పున డీ.బీ. టీ పద్ధతి లో సాయం అందించటం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. ఇళ్ల లేదా కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ లే అవుట్ లు, రొడ్లుగా మారిన భూములు,పరిశ్రమలకు, గోదాం లకు, మైనింగ్‌కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్ళు, రప్పలు,గుట్టలతో ఉండి సాగుకు అనువుగా లేని భూములు వ్యవసాయ యోగ్యం కాని భూములుగా గుర్తించాలని అన్నారు. ఇందుకు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ,డి. టీ.సి.పి లే అవుట్ లు,పెండింగ్ లే అవుట్ లు, ముడా లే అవుట్ లు,నాలా, మైనింగ్ క్వారీ ల జాబితా,ఇండస్ట్రియల్ పార్క్ లు, జాబితా అందచేయడం జరిగిందని, ఈ డేటా ఆధారంగా క్షేత్ర పరిశీలన లో వ్యవసాయ యోగ్యమైన,వ్యవసాయ యోగం కాని భూములు గుర్తించాలని అన్నారు. రేషన్ కార్డుల జారీకి కుల గణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా క్షేత్రస్థాయి పరిశీలనకు అంద చేసినట్లు తెలిపారు. ఈ సమాచారం ఆధారంగా క్షేత్ర పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా (ఒక్కో విడత రూ. 6000 చొప్పున) సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వడం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేసుకున్న భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలై ఉండి, ఉపాధి హామీ పథకం కింద 2023 -2024 సంవత్సరానికి కనీసం 20 రోజులైనా పనిచేసిన వారు ఈ పథకానికి అర్హులని కలెక్టర్ తెలిపారు. ఈ జాబితాను పంచాయతీ రాజ్ శాఖ ద్వారా అందచేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లుకు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి నుంచి ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా జాబితా రూపొందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఎం.పీ.డీ. ఓ లు,మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. మున్సిపాలిటీ లో సూపర్ చెక్ కు అదనపు టీమ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర పరిశీలన పూర్తి చేసి, ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహించి నాలుగు పథకాల అర్హులైన లబ్దిదారుల ముసాయిదా జాబితా ప్రదర్శించి చదివి ఆమోదం పొందాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనకు షెడ్యూల్ గ్రామాల్లో టాం గ్రామ సభలు గురుంచి గ్రామాల్లో టాం ,టాం వేయించి ప్రచారం గావించాలని అన్నారు. రెవెన్యూ గ్రామాల వారీగా క్షేత్ర పరిశీలన, జీ.పి.వారీగా గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు.

స్వామివారి బ్రహ్మోత్సవాల్లో.. అభిమాన్యురెడ్డి



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలం చోక్కంపేట్ గ్రామంలోని తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు, బండ్ల కార్యక్రమనికి బీఆర్ ఎస్ యువనేత చించోడ్ అబిమా న్యు రెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, అలాగే దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అభిమన్యు రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అభిమాన్యురెడ్డి మాట్లాడుతూ ప్రజ లంతా పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో.. క్రీడాపోటీలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

హన్వాడ మండలం, తిరుమలగిరి, యారోన్పల్లి మునిమాక్షం, గ్రామాలలో, సంక్రాంతి పండుగ సందర్భంగా, ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం , రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీ, ఖోఖో, కబడ్డీ, క్రికెట్, రన్నింగ్, రకరకాల ఆటలు, నిర్వహించారు.గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి, మన్నపురం రాములు సిఐటి మండల నాయకులు , రేఖమయ్య మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో నూతన ఉత్తేజా నీ, పెంపొందిస్తాయని,శరీర దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసంను పెంపొందిస్తాయని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం , తెలంగాణ రాష్ట్రంలోను, క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం కల్పించేందుకు, బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణ, నాగయ్య,కృష్ణ, అంజి, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకగా.. కోళ్ల పంపిణీ



నవతెలంగాణ - నవాబ్ పేట

సంక్రాంతి కానుకగా జేకే ట్రస్ట్ పేదలకి కోళ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ లు నర్సింహ చారి సుధాకర్ చారి మాట్లాడుతూ సంక్రాంతి కానుకగా ప్రతి పేదవాడి ఇంటికి బ్రాయిలర్ కోళ్ల పంపిణీ చేయడంతో పాటు యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలో తమప్రతిభను మరింత మెరుగు పరుచుకోవాలనే ఉద్దేశంతో తమ ట్రస్ట్ గత ఐదు రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి బుధవారం మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రదానం చేశారు. పేదలకి కిరాణా సరుకులు పంపిణీ చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి మొదటి , రెండవ , మూడవ బహు మతులను ప్రదానం చేశారు .ఈ కార్యక్రమంలో జేకె ట్రస్ట్ డైరెక్టర్‌లు , సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : మాజీ జడ్పీటీసీ



నవతెలంగాణ - హన్వాడ

క్రీడలు మానసిక ఉల్లాసనికి ఎంతగానో దోహద పడుతాయని మాజీ జెడ్పీటీసీ బీ. నరేందర్ అన్నారు . మండలంలోని ఇబ్రహీంబాద్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా అంబేద్కర్ శివాజీ యువజన సంఘం ఇబ్రహీంబాద్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ హాజరై మాట్లాడారు . ఆటలలో గెలుపు ,ఓటమి సహజం అని అన్నారు. గెలిచిన వారు పొంగిపోకూడదు ఓడినా వారు క్రుంగిపోరాదని అన్నారు . మొదటి బహుమతి మంగంపేట్ తండా వారికీ రూ. 8000వేలు రెండవ బహుమతి గాడిరాల్ వారికీ రూ. 5000వేలు కప్ అందజేశారు. ఈ ఆటల పోటీలకు సహకరించిన మాజీ జెడ్పీటీసీని, సూర్యకాంతారెడ్డి నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు , గ్రామ పెద్దలు బెస్త యాదయ్య , సుదర్శన్ రెడ్డి , మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి , మాజీ సర్పంచ్‌లు కోస్గి శ్రీనివాసులు, చెన్న రెడ్డి, ఉప సర్పంచ్గోపాల్ వల్లూరు అంజిలయ్య , బసిరెడ్డి , రామయ్య , కాలే బాలయ్య, ఎర్ర ఆంజనేయులు , కిష్టయ్య నిర్వాహకులు వేపురి మల్లేష్ , కతలి , కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల వేగుచుక్క

- మార్పు కోసమే..మార్క్సిజం పయనం
- శ్రమ జీవుల హక్కుల కోసం పోరాడేదే ఎర్రజెండ
- సీపీఎం రాష్ట్ర మహాసభల తర్వాత పోరాటాలు ఉధృతం
- సీపీఎం జిల్లా కార్యదర్శులు
- 25 నుంచి సంగారెడ్డిలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

స్వాతంత్ర్య సంగ్రామం మొదలు కొని నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాయుధ పోరులో ఎందరో అమరులై లక్షల ఎకరాల భూములు పంచిన ఉద్యమాల వేగు చుక్క సీపీఎం అన్నది అక్షరాల నిజం. మహబూబ్‌నగర్ జిల్లాలో సీపీఐ (ఎం)దాని ప్రజా సంఘాల పోరాట చరిత్ర విజయాలు ఈ ప్రాంత ప్రజలకు తెలయనిది కాదు. నాడు బూర్జువా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేక ఉద్యమం ఒక కెరటంలా ఎగిసిపడింది. కులవివక్ష , చిరుద్యోగులకు వేతనాల పెంపు కాంట్రాక్టు రంగంలో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత ఇలా ఎన్నో ఉద్యమాలు చేపట్టి ప్రజల పక్షాన నిలిచింది. ప్రతి మూడేళ్లకు ఓసారి మైలు రాయిగా నిలిచే సీపీఎం రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి. ఈ సభల అనంతరం దేశానికి ముప్పుగా మారుతున్న బీజేపీ మత రాజకీయాలను ఎండగట్టాల్సిన ఉందని శ్రేణులు పార్టీ నాయకులు, శ్రేణులు అంటున్నారు. సీపీఎం రాష్ట్ర మహాసభలు మరో పది రోజుల తర్వాత సంగారెడ్డిలో జరుగనున్నాయి. కార్మిక, కర్షక ఉద్యోగులు ప్రజలు మహాసభలను విజయ వంతం చేయడానికి సిద్ధం అవుతున్నారు. కేంద్రం ప్రభుత్వం అనుసరించే మత తత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. లౌకిక విధానాలను కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నం అయ్యింది. రైతు చట్టాల పేరుతో వ్యవసాయ రంగాన్ని కార్పోరేటు చేతుల్లో పెట్టాలని చూసిన కేంద్రం మెడలు వంచేలా ఉద్యమాలు చేసిన చరిత్ర ఈపార్టీకి ఉంది. విద్యలో కశాయీకరణ ప్రవేశ పెట్టి మను దర్మ శాస్త్రాన్ని బలవంతంగా మనపై రుద్దే ప్రయత్నాలను ఎండగట్టాల్సిన సమయంలో ఐక్య ఉద్యమాలకు ప్రజలను సిద్ధం చేయాలి. దేశవ్యాప్తంగా నియంత్రుత్వ విధానాలతో ప్రజాస్వామ్యాన్ని మంట గలిపే ప్రధాని మోడి దూకుడుకు కళ్లెం వేయడానికి దానికి సీపీఎం వామపక్షాల ఐక్య సంఘటన ద్వారానే సాద్యం అవుతుంది. ఆదిశగా ఇప్పుడు జరిగే రాష్ట్ర మహాసభ ల అనంతరం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులు బావిస్తున్నారు. ఇక రాష్ట్రంలో 10 ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. ఎక కాలంలో రుణమాఫీ చేశామని చెబుతున్నా...వివిధ కారణాల చేత ఇంకా 15 శాతం మందికి మాఫీ కాలేదు. ఖరీఫ్ ముగిసి రబీ కాలం సగానికి వచ్చినా ఇంకా రైతు బరోసా ఇవ్వలేదు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఈ రాష్ట్ర మహాసభల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై కార్యాచరణ మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర మహాసభల కోసం సీపీఎం క్యాడర్ వివిధ ప్రజా సంఘాల వారు బహిరంగ సభకోసం సమాయత్తం అవుతున్నారు.

ఉద్యమాలను ఉధృతం చేస్తాం..



గత మహాసభల నుంచి ఇప్పటివరకు పార్టీ చేపట్టిన కార్యక్రమాలను సమీక్ష చేసుకొని వచ్చే మూడేళ్లకు ప్రణాళిక సిద్ధం చేసుకొని ప్రజా సమస్యల కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది. జిల్లాలో ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశాం. భూ సమస్యలు, రైతాంగం ఎదురుకుంటున్న సమస్యలు ఇంటి జాగాలు ఇచ్చి ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ఆందోళన చేశాం. కేంద్ర రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులు అమలు చేశాం. పొంచి ఉన్న బీజేపీ ప్రమాదం నుండి ఈ దేశ ప్రజల రక్షణ కోసం రాష్ట్ర మహాసభల అనంతరం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది.

- వెంకటస్వామి, సీపీఎం జిల్లా కార్యదర్శి, గద్వాల

కేంద్ర విధానాలపై ఉద్యమిస్తాం..



దేశంలో మత తత్వ విధానాలు ప్రమాధకరంగా మారాయి. లౌకిక శక్తులకు మనుగడ లేకుండా చేస్తున్నారు. ప్రశ్నిస్తే.. దేశ ద్రోహులుగా ముద్ర వేస్తున్నారు. దేశం రోజు రోజుకు నియంతల చేతుల్లోకి మారుతోంది. మత తత్వ శక్తులను అడ్డుకునేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలి. ముఖ్యంగా కేంద్ర మతతత్వ విధానాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఐక్య కార్యాచరణ మొదలు పెట్టాలి.సీపీఎం రాష్ట్ర మహాసభల అనంతరం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేయబోతున్నాం.

- వర్ధం పర్వతాలు, సీపీఎం జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్.

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ. 12 వేలు ఇవ్వాలి

- లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి
- విధివిధానాలు ప్రకటించాలి
- ఎవరెవరికీ ఎలా ఇస్తారనే దానిపై స్పష్టతివ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు



నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు వెంటనే విడుదల చేయాలని, అందుకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ లు డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలోఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్‌బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధి విధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితో పాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరుతో 12 వేల రూపాయల పథకాన్ని కుదించి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటి విధానాలు ప్రభుత్వం విరమించుకొని గ్రామ గ్రామాన భూమిలేని పేదలను గుర్తించాలని, ఐదు పది గుంటలు భూమి ఉన్న పేదలను కూడా ఈ పథకానికి అర్హులుగా తీసుకోవాలని, ప్రభుత్వము ఎకరం లోపు భూమి ఇచ్చి ఆ భూమిలో పంట పండడానికి అవకాశం లేకుంటే వారికికూడా 12 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రూ.12 వేల సాధన కోసం రానున్న కాలంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీసుకోవు పోరాటాల్లో అందరం ముందు ఉండాలని కోరారు.ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వి హనుమంతు, నాయకులు రఘు, రాములు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో ..

రాంసింగ్‌నాయక్ తండా ఘన విజయం



నవతెలంగాణ - నవాబుపేట

మండలం, కోళ్లగుట్ట గ్రామపంచాయతీ, బట్టోని పల్లి తండా సంక్రాంతి సంబరాలలో భాగంగా కీర్తిశేషులు వడ్త్య లక్ష్మణ్ నాయక్ స్మారకార్థం నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్, బట్టోని పల్లి గ్రామపంచాయతీ క్రికెట్ టోర్నమెంట్ గత నాలుగు రోజులుగా హెూరాహెూరీగా 30 టీంలు తల బడ్డాయి.ఫైనల్లో రాంసింగ్ నాయక్ తండా,కోళ్లగుట్ట తండా టీంలు తలపడి చివరగా రాంసింగ్ నాయక్ తండా జట్టు మొదటి స్థానంలో, కోళ్లగుట్ట తండా రెండో స్థానంలో నిలిచింది. క్రికెట్ టోర్నమెంట్ ముగింపుసభకు నవాబుపేట సబ్ ఇన్స్పెక్టర్ విక్రమ్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్‌లు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. బట్టోనిపల్లి తండా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభలో లంబాడి హ క్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్, కొ ల్లూరు మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు, ఉమ్మడి కొల్లూరు గ్రామ పంచా యతీ నాయకులు మహమ్మద్ ఖాజా మైనోద్దీన్, వాసు యాదవ్,గోపాల్ గౌడ్, విస్లావత్ వెంకట్రావు, మహమ్మద్ ఖాదర్ తదితరులు పాల్గొని బహుమతులు అందజేశారు. నవాబుపేట సబ్ ఇన్స్పెక్టర్ విక్రమ్ మాట్లాడుతూ యువత క్రీడలతోపాటు జీవితంలో తమ కాళ్ళపై తాము నిలబడే ఆటను ఎంచుకొని ఉద్యోగంలో స్థిరపడాలని అన్నారు. కీర్తిశేషులు లక్ష్మణ్ నాయక్ జ్ఞాపకార్థం వారి సోదరుడు భాస్కర్ నాయక్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ బీ.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్ల, రిజర్వేషన్ వల్ల ప్రతి లంబాడి తండాలో ప్రతి విద్యార్థి పైచదువులు చదివి ఉన్నత స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. చదువుతోపాటు రాజకీయ జ్ఞానంతో తండాలో అందరూ చైతన్యవంతులు అవుతున్నారని అన్నారు.గ్రామీణ ఆటలు,క్రీడలు లంబాడి యువతకు కొత్త కాదని, రాష్ట్ర ప్రభుత్వం గిరిజన యువత నైపుణ్యాన్ని గుర్తించి విద్యతోపాటు క్రీడల పట్ల సహాయం అందిస్తే ఉన్నత స్థానంలో నిలు స్తారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఎన్నో గురుకులాలు ఏర్పాటు చేయ డం జరిగిందని తండాలో ఉన్న యువత ప్రతి విద్యార్థిని గురుకులాలలో చేసే టట్లు సహాయం చేయాలని అన్నారు.విద్య ద్వారానే మన తలరాతలు మారు తాయని విస్లా వత్ చందర్ నాయక్ అన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన రాంసింగ్ నాయక్ తండా జట్టుకు రూ.12,500 నగదుతో పాటు ట్రో పీని అందించారు.రెండవ బహుమతి ఉల్లగుట్ట తండా జట్టుకు రూ.6,500 నగదు తో పాటు ట్రోఫీని అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతావత్ శంకర్ నాయక్,నిర్వాకులు వడ్త్యా భాస్కర్ నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు వడత్య తులసి రామ్ నాయక్,మండల అధ్యక్షులు మూడవత్ సంతోష్ నాయక్, మండల నాయకులు కేతావత్ భాస్కర్ నాయక్, మహమ్మద్ ఖాజా మైనోద్దీన్, కేతావత్ గోపాల్ నాయక్, దేశ్యా నాయక్, బి. రాజశేఖర్, కుమార్, ప్రకాష్ నాయక్, తారాసింగ్, రవీందర్ నాయక్, పాండు నాయక్ భాస్కర్ నాయక్, రామ్ చందర్ నాయక్, బాబ్యా నాయక్, అర్జున్ నా యక్, బాల కృష్ణ, గణేష్ నాయక్,రామ్ కుమార్, అంతయ్య, బి.జంగయ్య, గౌరయ్య, నాయకులు, మాజీసర్పంచులు, మాజీఎంపీటీసీలు, యువత, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం

- ప్రజా వాగ్గేకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

లిభారత స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని యువత కొనసాగించాలని ప్రజా వాగ్గేకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న పిలుపునిచ్చారు దేశిటిక్యాల గ్రామంలో 12,13,14 తేదీలలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ముగింపు సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం యువత భారత స్వతంత్ర ఉద్యమ నాయకులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ సుభాష్ చంద్రబోస్ చంద్రశేఖర్ ఆజాద్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగ అంటేనే పల్లెల్లో క్రీడలు ముగ్గులు రంగవల్లులతో రైతులు ఆనందంగా జరుపుకునే పండుగ అలాంటి క్రీడలను డీవైఎఫ్ఐ యువజన సంఘం నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను నైపుణ్యాన్ని వెలికితీయడం శుభ పరిణామం అని, ఆయన కొని ఆడారు ప్రభుత్వాలు గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సహిస్తే మట్టిలో మాణిక్యాల లాంటి క్రీడాకారులు పుట్టుకొస్తారని ఆయన అన్నారు.ఈ పోటీలను యువత గెలుపు,ఓటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని గుర్తు చేశారు. ఈ పోటీలలో మొదటి విజేతగా బీబీఆర్ ఫౌండేషన్ టీం రెండో విజేతగా లింగాల టీం మూడో విజేతగా చంద్రకల్ టీం గెలుపొందాయి . ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ అమృతమ్మ ,మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి ,అచ్యుతా రెడ్డి , గ్రామ పెద్దలు అమరేందర్ రెడ్డి ,రామకృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరశు రాములు, సీఐటీయూ జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్ , డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు, డీవైఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు, చందు,రాజు, కళ్యాణ్ రాము తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి పథకాల అమలును..

పకడ్బందీగా నిర్వహించాలి : ఎంపీడీఓ



నవతెలంగాణ - నవాబ్ పేట

నేటినుంచి సంక్షేమ పథకాల అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు ఆత్మీయ బంధువు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను కలెక్టర్ ఆదేశించడంతో మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శిల సమావేశంలో ప్రత్యేక అధికారి , ఎంపీడీవో జయరాం నాయక్ సూచి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఏర్పా టు చేసి సరైన లబ్ధి దారులకు న్యా యం చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధి దారులను గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీఓ బద్రునాయక్ , వ్యవసాయ అధికారి కృష్ణ ,కిషోర్ ,డిప్యూటీ తహసీల్దార్ గాయత్రి. ఏపీఎం జీవరత్నం ఏపీఓ జ్యోతి ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజ రాజేశ్వరీ , పంచాయతీకార్యదర్శులు , ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

నవతెలంగాణ - మిడ్జిల్

మండలంలోని చిల్వేర్ గ్రామంలో కోస్గి శంకరమ్మ దురదుష్ట వషాత్తు అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ సర్పంచ్ సంయుక్త రాణి జైపాల్ రెడ్డి, రూ.5000లు, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలి యాదయ్య,రూ.5000 వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు రూ.10,000లను ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ లకు సంబంధం లేకుండా మంచి మనస్సుతో పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ముంగి శంకరయ్య గౌడ్ ,ఉపాధ్యక్షులు వెంకటస్వామి మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు రామస్వామి గౌడ్ రాజమళ్ళయ్య ,గంజికుంటి ఆంజనేయులు, పెద్ద భీమయ్య ,మాజీ వార్డ్ మెంబర్ తొంట రమేష్ మీసాల కృష్ణయ్య, వెంకటయ్య,శివ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సంక్రాంతి సుంకులమ్మ బోనాలు



నవతెలంగాణ-వీపనగండ్ల

చిన్నంబాయి మండల పరిధిలోని గ్రామంలో గ్రామ ప్రజలు సుంకులమ్మ పండుగ పురస్కరించుకొని డప్పులు వాయిద్యాలతో ఊరేగింపుతో గ్రామస్తులు, మహిళలు బోనాలతో తరలివెళ్లి సుంకులమ్మ దేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, వాడి నెంబర్ విజయ్ కుమార్, గ్రామస్తులు ఎస్.శ్రీనివాసులు, తరగం కృష్ణ, నాగ శేషులు, సుదర్శన్ కండక్టర్ తిరుపతయ్య, మహేష్, కానిస్టేబుల్ సాములయ్య డి.మధు, డి.సురేష్, కురు మయ్య, లక్ష్మయ్య, స్వాములయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ కుటుంబానికి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ పరామర్శ



నవతెలంగాణ-పెబ్బేర్

పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి మామ ఎద్దుల రాములు మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ ఎద్దుల కరుణశ్రీ సాయి స్వగృహానికి విచ్చేసి వారిని పరామర్శించి వారి కుటుంబాన్నికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దుల రాములుతో వారికున్న పరిచయాన్ని, జ్ఞాపకాలను పంచుకుని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, గోపి బాబు, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ దిలీప్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజశేఖర్, సిద్ధిరాములు, సురేష్, భీష్మ, ఉపాధ్యాయులు శివశంకర్ పాల్గొన్నారు.

దివ్య ఖురాన్ సూక్తులు ఆచరణీయం




నవతెలంగాణ-ఆత్మకూరు

దివ్య ఖురాన్ ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని ప్రతి ముస్లిం నిత్యం కురాన్ పఠనం చేయాలని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల అరబిక్ స్కూల్స్ అధ్యక్షులు మౌలానా జమాలుర్ రెహమాన్ అన్నారు. మంగళవారం రాత్రి ఆత్మకూరులోని మదర్స ఈమాదుల్ ఉలూమ్ అరబ్బీ పాఠశాల 24వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ మౌలానాలు తజంముల్ సాహెబ్, అబూ బక్కర్, జాబీర్ అబ్దుల్ అలీమ్ షేక్షేదుల్లా జాబీర్ లు దైవ సందేశం ఇచ్చారు. మహమ్మద్ ప్రవక్త దివ్య సూక్తులను బోధించారు దివకురాన్ ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని ప్రతి ముస్లిం ఖురాన్ పఠనం చేయాలనీ ప్రతి రోజు ఐదు పూటలా నమాజ్ చేయాలని, మహమ్మద్ సల్లల్లాహు అలై వసల్లం వారు చూపించిన మార్గాలను ఆచరించాలని, దానధర్మాలను చేయాలని, తల్లిదండ్రులను గౌరవించాలని, ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. అనంతరం ఇక్కడ దివ్య ఖురాన్ పట్టణం పూర్తి చేసిన విద్యార్థులకు సన్మానించి ప్రపంచశాంతి కోసం ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆఫీస్ జియాపూర్ రహమాన్ హెడ్మాస్టర్ ఆఫీస్ రఫీ యుద్దీన్, మౌలానా ఉబేదుర్ రహ్మాన్ తమిమ్, ముస్లిం సోదరులు, విద్యార్థులు తదితరులున్నారు.

'నేటి యువత సేఫ్ జర్నీ - దేశానికి శ్రీరామరక్ష'

- 'విజయవంతమైన బైక్ సేఫ్ రైడింగ్ క్రీడలు'



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నేటి యువత సురక్షితంగా గమ్యానికి చేరే ప్రయాణమే దేశానికి శ్రీరామరక్ష అని క్రీడా నిర్వాహకులు డాక్టర్ మావిళ్ళ శేఖర్, వెంకటేష్ గౌడ్, శివాజీ, శశి పాల్, కావాలి కృష్ణ, అన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలోని మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా యువకులను ఉత్తేజపరిచేందుకు గ్రామ పెద్దల సమక్షంలో యువకులకు బైక్ సేఫ్ జర్నీ రైడింగ్ క్రీడలు హనుమాన్ దేవాలయ సమీపంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణం మిన్న, నేటి సమాజ నిర్మాణం యువత శక్తి యుక్తులపై ఆధారపడి ఉంటుందని, అందుకు యువకులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు సురక్షితంగా తమ గమ్యానికి చేరి దిశగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి, లైసెన్స్, వాహన ఆర్సి కలిగి, రోడ్డు భద్రత - ఫ్రెండ్లీ పోలీస్‌లకు సహకరించాలన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వరాదన్నారు. ప్రత్యేకంగా యువకులు మద్యపానం, ఆల్కహాల్, డ్రగ్స్, సిగరెట్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. తెలిసీ తెలియక చేసిన తప్పుకి చట్టపరంగా జీవితాంతం శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. కావున చట్టాన్ని గౌరవించి సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని, మన కన్న తల్లిదండ్రుల కలలను సహకారం చేసే దిశగా యువత లక్ష్యాలు, సాధించే క్రమంలో అనునిత్యం తగిన జాగ్రత్తలు పాటిస్తూ కుటుంబ సమేతంగా ఆనందంగా సంతోషంగా జీవిస్తూ సమాజంలో అందరికీ స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఈ యొక్క బైక్ సురక్షిత ప్రయాణం క్రీడలను 100 మీటర్ల వరకు నిర్వహించటం జరిగింది. ఈ క్రీడల్లో సుమారు 50మంది యువకులు పాల్గొన్నారు. క్రీడల్లో ప్రథమ బహుమతి కెంచ శేఖర్, ద్వితీయ బహుమతి మాడుగుల అరవింద్, తృతీయ బహుమతి మాధవుని శేఖర్, చతుర్ బహుమతి మావిళ్ళపల్లి సురేష్ గెలుపొందారు. క్రీడల్లో గెలుపు సాధించిన యువకులకు గ్రామ పెద్దలు మధు నాగుల సుల్తాన్, ద్యాసని రాజశేఖర్ రెడ్డి, గుండ్రాతి తిరుపతయ్య గౌడ్, నాగిళ్ల రామచంద్రుడు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా బండలాగుడు పోటీ



పెద్దకొత్తపల్లి : సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్‌లో వృషభ రాజుల బండలాగు పోటీలను నిర్వహించారు. అదేవిధంగా కూడా వృషభ రాజుల బండలాగు పోటీలను నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలను పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీరం సుదర్శన్ రెడ్డి, సింగిల్ విండో బుడుగు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ మెరుగు రాజు, పెద్ద కొత్తపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ డి.బాలస్వామి, ఎంపీటీసీలు శశికళ శివ శంకర్, రవికుమార్, ఉప సర్పంచ్ సొంత ఎల్లయ్య, వార్డు సభ్యులు గడ్డికోపుల ఎల్లయ్య, మహేష్ ఆచారి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2

నవ తెలుగు దినపత్రిక

వనపర్తి

గురువారం | జనవరి 16, 2025 | www.navatelangana.com

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్ట దగ్గర చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే ఉత్సవాల్లో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన హయాంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు వేయించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామని మాజీ ఎమ్మెల్యే అన్నారు . ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా చిన్నంబావి మండల పరిధిలోని చిన్నదగడ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ ఖాదర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, నాయకులు వేణుమాధవ్ రెడ్డి, వల్లభాపురం తేజ రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు







నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని గాంధీనగర్‌లో మంగళవారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంధం మదన్ మాట్లాడారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు ఇతర క్రీడలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. 1980 నుంచి భారత ప్రజాతంత్ర యువజన సంఘం(డీవై ఎఫ్ఐ), అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా క్రీడలు జరుగుతున్నాయని, అందులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగకు రైతులకు పంటలు ఇంటికి చేరిన సందర్భమని, రైతు కూలీలు ఆర్థికంగా డబ్బులు ఉండే కాలమని ఈ టైంలో పురుషులు పేకాట జూదం ఆడటం, తాగుడుకు బానిసలు కావడం ఇంట్లోకి వచ్చి భార్యలను కొట్టడం జరుగుతుందని, అలాంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు పండుగ సందర్భంగా ఐక్యం చేసేందుకు ఈ క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సంపన్నులను మరింత సంపన్నులుగా పెంచేందుకు ప్రయత్నం చేస్తుందని ఆదాని, అంబానీ, టాటా, బిర్లా లాంటి శతకోటీశ్వరులను అన్ని రకాలుగా ఆదుకుంటుందని కార్పొరేట్ టాక్స్ మాఫీ చేసిందన్నారు. బ్యాంకులకు ఎగ్గొట్టిన వాటికి రాయితీ ఇచ్చిందని, అదే పేదలపై భారాలు పెంచిందన్నారు. జీఎస్టీ పేరుతో అన్ని రకాల సరుకుల ధరలు పెంచిందని, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని విమర్శించారు. నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే దేశం-ఒకే భాష, ఒకే దేశం, ఒకే తిండి, ఒకే దేశం ఒకే నాయకుడు ఒకే దేశం, ఒకే మతమని అంటున్నారని, ఇది భారతదేశానికి పనికిరాదన్నారు. కడప లోపల కులం మతం కడప బయట మన మందరం భారతీయులమని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 గ్యారంటీలంటూ ఊరిస్తున్నదని, మహిళలకు ఉచిత బస్సు తప్ప ఏ హామీ అమలు కాలేదన్నారు. బస్సుల సంఖ్య పెంచాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రూ.4వేల పెన్షన్ రాలేదని, వికలాంగులకు రూ.6వేల పింఛన్ రాలేదని, మహిళలకు రూ.2500 రాలేదని, నిరుద్యోగులకు రూ.4వేలు ఇవ్వలేదని, రైతు రుణ మాఫీ సగమే అయిందని, రైతు భరోసా ఇంకా భరోసా కాలేదని విమర్శించారు. ఈ ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి కోయిలకొండ పూజ, రెండో బహుమతి గోర్ల సునీత, మూడవ బహుమతి డి.మహేశ్వరి గెలుచుకున్నారు.





కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డి.కురుమయ్య, జి.రాబర్ట్, గంధం హనుమంతు, సి.పుల్ల య్య, నందిమల్ల రాములు, మద్దిలేటి, ఎం.మన్యం, డి.బాలరాజు, గంధం గట్టయ్య డి.రవి, గంధం రవి, గోర్ల వెంకటేష్, జి.బాలపీరు, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతిని లక్ష్మీ ప్రసన్న గెలుచుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయుబ్ ఖాన్, మండలం నాయకులు మహేందర్ రెడ్డి, గ్రామ నాయకులు రఫిక్, నరసింహులు గౌడ్, రఫీ, బాలయ్య ఆనంద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడ రంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్







నవతెలంగాణ-వీపనగండ్ల

కేంద్ర ప్రభుత్వం క్రీడా రంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు.మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగింపు బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి.జబ్బర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దేశంలో సరైన క్రీడ పాలసీని అమలు చేయడంలో పాలకులు వైఫల్యం చెందారన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా శిక్షణ ఇచ్చి విఫలం చెందారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చడానికి ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిషా మాట్లాడిన వాక్యలే నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్యం లౌకిక వాదం ప్రజాస్వామ్యం లౌకిక వాదం సోషలిజాన్ని లేకుండా ఉండాలని దేశాన్ని మనువాద దేశంగా మార్చడానికి ఆర్ఎస్ఎస్ భావాలను అమలు చేయడానికి కుట్ర చేస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఈ సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ యువకులు ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకునే ఫారంల మీద 18శాతం జీఎస్టీ వేసి వారం మోపుతుందని మండిపడ్డారు. రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి కుట్ర చేస్తుందన్నారు. రైతుల పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వకుండా రైతాంగానికి రుణాలు ఇవ్వకుండా కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు అనేక ఆశలు కల్పించి ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ప్రభుత్వం ఏడాది పూర్తయి విజయోత్సవాలు నిర్వహించుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లలో నోటిఫికేషన్లతో పాటు 55, 143 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేయడం జరిగిందన్నారు. ఇంకా లక్ష 50వేల ఉద్యోగాలు మిగిలి ఉన్నాయన్నారు. అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించిన అందు తగ్గ నియామకాలు చేపట్టలేదని మండిపడ్డారు. నిరుద్యోగ యువతకు నెలకు 4000 భృతి చెల్లించలేదన్నారు. యూత్ డిక్లరేషన్ అమలు చేయలేదన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. గత ప్రభుత్వం క్రీడా మైదానాలు ఏర్పాటుచేసి చేతులు దులుపుకున్నదని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడ మైదానాలకు పరికరాలు, ట్రైనర్ లను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగం సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో చేపట్టే పోరాటంలో యువతీ యువకులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉమ్మడి జిల్లా స్థాయిలో గెలుపొందిన కబడ్డీ క్రీడాకారులకు బహుమతుల ప్రధానం చేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆటపాటలతో సంస్కృతి కార్యక్రమాలు భరతనాట్యం అలరింప చేశాయి. అదేవిధంగా బొల్లారం అదేవిధంగా బొల్లారంలో గ్రామీణ క్రీడ స్థాయి పోటీలో గెలుపొందిన వారికి గ్రామ నివాసి మాసుపల్లి నారాయణ సీపీఐ(ఎం) డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కృష్ణయ్య డివైఎఫ్ఐ జిల్లా, అధ్యక్షులు నాగరాజు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి , వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు ఎం.కృష్ణయ్య ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు మహబూబ్‌సాని ఆవాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.పెద్ద కాజా రైతు సంఘం మండల కార్యదర్శి ఎండి.మహబూబాషా, మండల నాయకులు ఎం.వి.వెంకటస్వామి టీవీఎస్ మండల కార్యదర్శి మురళి, నాయకులు రవి ప్రసాద్, రైతు సంఘం నాయకులు ఖాజా హుస్సేన్ శ్రీనివాసులు రఫీ, బొల్లారం డివైఎఫ్ఐ నాయకులు వెంకట స్వామి సురేష్ క్రాంతి కురుమయ్య ఐద్వా నాయకులు చిట్టమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి..

యువతి యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలంగాణ గీత కార్మిక సంఘం వనపర్తి జిల్లా నాయకులు రామచంద్రయ్య గౌడ్ రైతు సంఘ మండల కార్యదర్శి ఎండి.మహబూబ్ భాష, వల్లభాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ పార్వతీ, రాజు నాయక్ అన్నారు. పరిధిలోని వల్లభాపురం తండా గ్రామంలో తెలంగాణ గీత కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో యువతీ యువకులకు క్రీడల్లో ఆసక్తి కనబరిచేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కండక్టర్ తిరుపతి. ఆర్ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ నాయక్, బొజ్జ నాయక్, చిన్న రాముడు, శివన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ ఐద్వా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు తడట కుర్చీలాట ఇతర పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై రాణి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి, జీవీవీ రాష్ట్ర నాయకులు జితేందర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ఐద్వ మహిళా సంఘం జిల్లా కోశాధికారి ఎం.కవిత, ఉపాధ్యక్షురాలు రేణుక మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఐద్వ గ్రామ కార్యదర్శి మంజుల, రైతు సంఘం నాయకులు బాలస్వామి,మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య ప్రజాసంఘాల నాయకులు ఆశన్న, ఈశ్వర్, మురళి, వెంకటేశ్వర గౌడ్, రామన్ గౌడ్, లక్ష్మణ్, బత్తుల రాముడు, జానీ, వెంకన్న గౌడ్, హరీష్, శైలజ, శిరీష, అప్పమ్మ తేజమ్మ పాల్గొన్నారు.

వనపర్తి : వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల విజేతలకు మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మొదటి, రెండవ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపట్టిందని క్రీడలతో దేహదారుఢ్యం లభించడంతోపాటు వ్యక్తిగత ప్రగతి నలుమూలల చాటవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చిట్యాల గ్రామ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని నాయకులు కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. గ్రామ నాయకులు రఘుపతిరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పానగల్ : క్రీడలు మానసిక ఉల్లాసనిస్తాయని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాలయ్య నాయక్ పానగల్ ఎస్సై శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తాండ, లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు తెల్లరాళ్లపల్లి గ్రామంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలను నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ఎస్సై శ్రీనివాస్ యాదవ్‌తో పాటు బాల్య నాయక్ బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్టార్ పాఠశాల ప్రిన్సిపాల్ శేఖర్ యాదవ్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, యువజన సంఘం నాయకులు కృష్ణయ్య, రైతు సంఘం నాయకులు జమ్మలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సాయిలు, సీఐటీయూ నాయకులు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఆటలు ప్రారంభ సూచకంగా డీవైఎఫ్ఐ జెండాను చంటి ఆవిష్కరించారు. అనంతరం బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. కబడ్డీ ప్రథమ బహుమతి గ్రౌండ్ టీమ్‌కు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, రెండవ బహుమతి భగత్ సింగ్ నగర్‌కు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, అంపైర్లకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవ, బహుమతులు అందజేశారు. వాలీబాల్ మొదటి బహుమతి గ్రౌండ్ టీమ్‌కు డీవైఎఫ్ఐ మండల నాయకులు ప్రతుష్, రెండవ బహుమతి భగత్ సింగ్ నగర్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు అవినాష్, వాలంటీర్లకు జేవీవీ జిల్లా నాయకులు రవికుమార్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రమేష్, డీవైఎఫ్ఐ మండల నాయకులు చంటిలు బహుమతులు అందజేశారు. గత 26 సంవత్సరాలుగా అమరచింతలో కులం వద్దు మతం వద్దు ఐక్యత కొరకు ఆటలు అనే నినాదంతో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఈ క్రీడలు నిర్వహించినట్లు వారు తెలిపారు.

సింగంపేట గ్రామ సమీపంలో...

అమరచింత మండలంలోని సింగంపేట గ్రామ సమీపంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగింది. రెండు రోజులపాటు జరిగిన ఈ క్రీడలు మంగళవారం ముగిశాయి. క్రీడా పోటీలను అమర చింత ఎస్సై సురేష్ ప్రారంభించారు. మంగళవారం బహుమతి ప్రధానోత్సవానికి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆర్.రమేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సోదర భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏ విజయ కుమార్, చిన్న ఆంజనేయులు, కే.రాజకుమార్, వడ్డే శ్రీనివాసులు, కృష్ణమోహన్, సుదర్శన్, రఘు, కే.రవికుమార్, కే.నారాయణ, అనిల్ గౌడ్, ప్రేమ్, మాజీ సర్పంచ్ రఘు మేకల సత్యన్న, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మదనపురం : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని డీవైఎఫ్ఐ కో-కన్వీనర్ జి.మహేష్ అన్నారు. మంగళవారం మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) నాయకులు అనంత రాములు, అరుణ్‌ల స్మారకర్థకంగా గ్రామ స్థాయి సంక్రాంతి క్రీడోత్సవాలను నిర్వహించారు. కబడ్డీ, రన్నింగ్, కుర్చీలాట, కప్పగంతులు, చెంచాట, స్కిప్పింగ్ సంక్రాంతి క్రీడోత్సవాలను జరిపారు. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు.ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, గొల్ల వసంత, శ్రీనివాసులు, పిటి బాలకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సాయిబాబా, మాజీ సర్పంచ్ వాకిటి సత్యం, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నరసింహులు, జూరాల రాములు, డీవైఎఫ్ఐ నాయకులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, నాయకులు వాకిటి లక్ష్మయ్య, మణి వర్ధన్, వెంకట రాములు, చిరంజీవి, మాసన్న, చెన్నయ్య విష్ణు, పురుషోత్తం, పెద్ద మన్యం, విద్యార్థిని, విద్యార్థులు గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పెబ్బేరు : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని తోమాలపల్లి గ్రామంలో నిర్వహించిన ఎంపిఎల్ 7 విజేతగా ఎస్వీ మిత్రా చాలెంజర్స్ నిలిచింది. గత నాలుగు రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీలు రసవతరంగా సాగాయి. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బుల్లెట్ రైడర్స్‌తో తలబడి విజేతగా నిలిచింది. మొదటి బహుమతి రూ.20వేలు దాత కృష్ణయ్య యాదవ్, రెండో బహుమతి దాత రూ.15వేలు ఫ్రెండ్స్ యూత్, మూడవ బహుమతి దాత రూ.10వేలు గౌను బుచ్చారెడ్డి, రాంరెడ్డి బ్రదర్స్ అందించారు. వీరితోపాటుతో మాలపల్లి గ్రామ పెద్దలు అందరూ సహకరించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణ మధు, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి లావణ్య ముగ్గులన్నా, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, మాజీ ఎంపిటిసి మన్యం కృపాకర్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.











నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | జనవరి 16, 2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ.ఆంజనేయులు



నవతెలంగాణ-కల్వకుర్తి

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరగనున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు కోరారు. కల్వకుర్తిలో బుధవారం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సందర్భంగా సిద్దిపేటలో మొదటి రోజు ప్రజా ప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు తెలిపారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన ప్రజా ఉద్యమాలు సాధించిన విజయాలపై మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటారని మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ.రాఘవులు హాజరైతారన్నారు. మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు సానుభూతిపరులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సీ.ఆంజనేయులు రంగారెడ్డి జిల్లా నాయకులు కానుగుల వెంకటయ్య, పార్టీ నాయకులు బోల్లె జగన్, లక్పతి, బక్కయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదమ్మకు నివాళులు అర్పించిన నాయకులు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మండలంలోని మార్చాల గ్రామంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు తలసాని రామకృష్ణారెడ్డి రిటైర్డ్ జీహెచ్ఎం సతీమణి యాదమ్మ అంత్యక్రియలకు ఉమ్మడి జిల్లా యూటీఎఫ్ పూర్వపు అధ్యక్షులు ఏపి.మల్లయ్య, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ స్టేట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చిన్నయ్య, జిల్లా కోశాధికారి జె.బాల్‌రాజు, జిల్లా కార్యదర్శి యన్.నెహ్రూ ప్రసాద్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.పరశురాములు, జేవీవీ జిల్లా నాయకులు బి.చంద్రశేఖర్, ఎన్.పి.వెంకటయ్య, యూటీఎఫ్ జిల్లా నాయకులు ఎం.నర్సింహా, డి.జగన్, యు.కృష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు వర్ధం పర్వతాలు, బి.ఆంజనేయులు, రిటైర్మెంట్ ఉపాధ్యాయులు ఆర్.రాంరెడ్డి, యాదగిరిచారి, కృష్ణారెడ్డి, బాల్ లింగయ్య పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

- **హాజరైన రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవీయన్ రెడ్డి**

నవతెలంగాణ-వంగూరు



వంగూరు మండలంలోని అన్నారం గ్రామంలో గల శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలు ఈ నెల 14, 15 రెండు రోజులు కొనసాగాయి. ఈ సందర్భంగా వచ్చిపోయే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కెవియన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన కెవియన్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకొని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఎడ్లబండ్ల ఊరేగింపులో కెవియన్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉత్సాహపరిచారు. ఈ నేపథ్యంలో ఆలయం వద్ద రోడ్డు, భక్తుల సౌకర్యార్థం షెడ్ నిర్మించాలని ఆలయ కమిటీ సభ్యులు కెవిన్ రెడ్డిని కోరారు. స్పందించిన ఆయన రోడ్డు, షెడ్ నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కెవిఎన్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెరుగు రంగారెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి, మెరుగు సుదర్శన్ రెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు నారాయణరెడ్డి, దొడ్ల సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ నారీమల్ల భాస్కర్, వైస్ చైర్మన్ చిన్న చెన్నయ్య, మాజీ చైర్మన్ గోపాల్, వెంకట్ స్వామి, కేశవులు, అన్నదాత దాసరి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్ళి నీట మునిగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గంగారం గ్రామంలో మంగళవారం ఉదయం చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి దుదేకుల మైబు(60) అనే వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మైబు గ్రామ శివారులోని రంగయ్య కుంటలో చేపలు పట్టేందుకువెళ్ళాడు. నీటిలోకి దిగిన మృతుడు కాళ్ళకు వల చుట్టుకోవడంతో నీట మునిగి ఊపిరి ఆడక మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఆరుగురు పిల్లలు ఉన్నట్లు పేర్కొన్నారు. అంత్యక్రియలు కూడా నిర్వహించలేని దుస్థితిలో ఉన్న నిరుపేద కుటుంబానికి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి ఆర్థిక సాయం అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

'ఆపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్స్'

ఊరుకొండ : ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్స్ అండగా నిలుస్తున్నాయని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు కుడుముల తిరు పతిరెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన కొండేటి ఉమాపతి రెడ్డికి, మండల కేంద్రానికి చెందిన బండి రజిత భర్త మల్లేష్‌లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దార జంగయ్య, మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, దేవాలయ కమిటీ డైరెక్టర్ దార బంగారయ్య, మాజీ వార్డ్ నెంబర్ కంఠం నరసింహ, మాజీ ఉపసర్పంచ్ కంఠం యాదయ్య ప్రశాంత్ రెడ్డి, నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- **ఇద్దరు మృతి** • **మరో ఇద్దరికి గాయాలు**



కల్వకుర్తి : మండలంలోని తర్నికల్ గ్రామ సమీపంలోని తిరుపతి హైవే రోడ్డుపై బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కల్వకుర్తి నుంచి తోటపల్లి వైపు ఆటోలో వెళుతున్న ఓ కుటుంబాన్ని ఎదురుగా వచ్చిన కారు అతివేగంగా ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తోటపల్లి గ్రామానికి చెందిన మహేష్, బంగారయ్య అనే వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందగా ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌పై మృతుల కుటుంబ సభ్యులు దాడి చేశారు. పోలీసులు వెంటనే స్పందించి కారులో ఉన్న వారిని వెంటనే పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఐదేళ్లుగా అన్నదానం

నవతెలంగాణ- కోడేరు



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే ప్రజలకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఎత్తం పాషా తెలి పారు. మండల పరిధిలోని ఎత్తం గ్రామ సమీపానగల ఎత్తం గట్టు రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వస్తున్న వందలాది మంది భక్తులకు ఐదు సంవత్సరాలుగా ఎత్తం గ్రామానికి చెందిన పాషా అనే యువకుడు అన్నదానం, నీటి వసతి కల్పించడం పట్ల పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్లుగా సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల పలువురు ఎత్తం పాషాను అభినందించారు. కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం అన్నదానం నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు.

సామాజిక సేవకులు సుంకిరెడ్డి

- **స్కిల్ ఫ్యాక్టరీ ద్వారా యువత జీవితాల్లో వెలుగులు**
- **ఉపాధి కల్పించడమే లక్ష్యం.. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వారిది పాలమూరు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం. ఆయనది పారిశ్రామిక రంగంలో ఊపిరి సలపనంత పని. ఖాళీ దొరికిందంటే చాలు సామాజిక సేవ ఉపాది కల్పన, బడుగు బలహీన వర్గాల వారికి భరోసా కల్పించడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. తమ ఆలోచనలకు అనుగునంగా సమస్యల పరిష్కారం కోసం ఎజెండా రూపొందించి వాటిని అమలు చేయడానికి ప్రణాళికాబద్దంగా ముందుకెళ్తున్నారు. తన ఆలోచనలకు అనుగునంగా ప్రణాళికలు రూపొందించి ముందుకు కదులుతున్నారు. ఐక్యత పౌండేషన్ ద్వారా ఒక ట్రస్టు ఏర్పాటు చేసి శాయిశక్తుల పేదలకు ఆపన్నహస్తం అందిస్తున్నారు. విద్య, వైద్యం, ఉపాధి ప్రధాన లక్ష్యంగా వారు పనిచేస్తున్నారు. ఆయన ప్రముఖ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి. ఇటీవలరు రూ.కోటీ ఖర్చు పెట్టి శంకర నేత్రాలయ ద్వారా ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి ఈ జిల్లా ప్రజల చేత శభాస్ అనిపించుకున్నారు.

స్కిల్ ఫ్యాక్టరీ కోసం ఆరాటం..

మూడేళ్లుగా అమెరికాను వదలిపెట్టి కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యతా పౌండేషన్ కార్యక్రమాల ద్వారా రూ.కోట్లు ఖర్చు చేసి అనేక మందికి భరోసా కల్గించారు. సంక్షేమ రంగంతో పాటు ఇప్పుడు యువతపై దృష్టి పెట్టారు. అసలు



యువతలో నైరాష్యం ఎందుకు ఏర్పడంది. వారిలో పట్టుదల ఎందకు సడలిపోతుంది. వారు పోటీ పరీక్షలకు ఎందుకు సిద్ధం కాలేక పోతున్నారు. పీజీలు చదివి ఐటీ సాంకేతిక చదువుల్లో ఉత్తీర్ణత సాధించి ఎందుకు ప్రయోజకులుగా మారలేకపోతున్నారు. అన్న విషయాలపై దృష్టి సారించారు. పోటీకి తట్టుకునేలా మనం యువతను తయారు చేయలేమా అంటూ అనేక మందితో ఆయన అభిప్రాయాలు పంచుకున్నారు. విడివిడిగా మాట్లాడారు. అందరితో కలిపి డిబేట్ పెట్టారు. అందరి వల్ల ఆయనకు తెలిసింది ఒకటే. పోటీ పరీక్షలకు పాయేంత నైపుణ్య యువతలో కొరవడింది. డిగ్రీ, పీజీ వరకు చదివారు తప్ప వారు ఏ రంగానికి పనికి వస్తారో నిర్ణయించుకోలేక పోతున్నారు. సరిగ్గా ఇక్కడే ఆయన మెదడులో ఓ ఆలోచన వచ్చింది. నైపుణ్యతను పెంచే స్కిల్ ఫ్యాక్టరీ పెడితే ఎలా ఉంటుందని భావించారు. అనుకున్నదే తడువుగా ఆయన ఫ్యాక్టరీ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఈ ఫ్యాక్టరిలో యువతకు స్కిల్ పెంపుదల చేసి వారు ఏ రంగానికి పనికి వస్తారో ఆరంగానికి సంబంధించిన పరిశ్రమలో ఉద్యోగం వచ్చేలా చేస్తారు. మోటారు రంగం, వైద్యం, విద్య, ఉపాధి, ఐటీ, హోటల్ ఇలా రంగం ఏదైనా సరే శిక్షణ ఇవ్వాలని అనుకున్నాడు. అదే పనిలో ఆయన తలమునకలై ఉన్నారు. 2025 జనవరి నుంచి స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు ఉండి స్కిల్ లేక ఇబ్బందులు పడుతున్న వారికి స్కిల్ ఫ్యాక్టరీ యువతకు ప్రయోజనం చేకూరే విధంగా ఉంటుంది.

ఉపాధి అవకాశాల కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు..



యువతలో నెలకొన్న నైరాశ్యాన్ని తొలగించి వారిని ప్రయోజకులనుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయబోతున్నాం. ముఖ్యంగా స్కిల్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసుకొని ఈ ఏడాదిలోనే ప్రారం భించబోతున్నాం. ఉద్యోగాలు లేక పరిశ్రమల్లో అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న యువత ఇక నుంచి ఎటువంటి ఆవేదన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎవరు ఎందులో ప్రావీణ్యత ఉందో అందులో మరింత లోతైన శిక్షణ ఇచ్చి మంచి ప్రయో జకులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం.

- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ.

పలు పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానం







నవతెలంగాణ-వంగూరు

ముగ్గుల, వాలీబాల్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా, ముగ్గుల పోటీలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరశురాముల, ఆంధ్రజ్యోతి ఇన్చార్జి వెంకటయ్య చేతుల మీదుగా అందజేశారు. అలాగే రంగాపూర్ గ్రామంలో వృషభ రాజుల బండలాగుడు పోటీలు రావి చెట్టు దుర్గ మాత ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బండలాగుడు పోటీలో 9 గ్రామాల వృషభ రాజుల లెంకలు పాల్గొన్నాయి. ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చే దాతలు క్యామ మల్లయ్య మొదటి బహుమతి ధాత రూ.30వేలు, ద్వితీయ బహుమతి దాత అల్లె శేఖర్ రూ.20వేలు, తృతీయ బహుమతి దాత ఒగ్రె తాను రూ.10వేలు ప్రధానం చేశారు. బండలాగుడు పోటీలో మొదటి బహుమతి ఆర్‌జేఆర్ఎస్ బుల్స్ రంగాపూర్, ద్వితీయ బహుమతి చెన్నఎల్లస్వామి, తృతీయ బహుమతి చిన్న వెంకటయ్య పోతారెడ్డిపల్లి గ్రామం వారికి గెలుపొందారు. కార్యక్రమంలో మామిడాల కొండల రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చింతా ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బి.బాలస్వామి, కేవీపీఎస్ వంగూరు మండల కార్యదర్శి పులిజాల అశోక్, టీచర్ చంద్రారెడ్డి, డి.నరేందర్ రెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు శ్రావణ్, సతీష్, సీఐటీయూ నాయకులు పరుశురాములు, ఉప సర్పంచ్ చిట్టెమ్మ, లక్ష్మయ్య, వై చైర్మన్ రొడ్డ బాలస్వామి, వెంకటమ్మ చిన్నయ్య, ప్రగతి యువజన సంఘం అధ్యక్షులు పులిజాల రమేష్, శ్రీకాంత్, ఐద్వా గ్రామ కార్యదర్శి సంధ్య, వార్డ్ మెంబర్ రాజిరెడ్డి, గున్న ఆనంద్ రెడ్డి, నరసింహారెడ్డి, అచ్చంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య, అల్లె భీమయ్య, నరసింహ, లక్ష్మయ్య, ప్రవీణ్ రెడ్డి, సాయిబాబు, శరత్ కుమా ర్, నరేష్, రాజు, నాగయ్య, ఎల్లయ్య, ఎస్‌బీఎం సీఈవో సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని గుడ్లనర్వ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గెలిచిన జట్టుకు మొదటి బహుమతిగా మాజీ సర్పంచ్ మల్లికార్జున నాయక్ రూ.5వేలు, రెండవ బహుమతి మాజీ ఎంపీటీసీ గూడకాశన్న రూ.3వేలు అందజేశారు. కార్యక్రమంలో ఎండి.సర్వర్, లక్ష్మీకాంత్, లేట్ల అశోక్ కుమార్, పర్వతాలు, మేకల రమేష్, శివశంకర్, సగర సంగం గుడ్లనర్వ అధ్యక్షులు బీం సాగర్, అతినారపు సంజీవ, క్రీడాకారులున్నారు.

ఊరుకొండ : మండల పరిధిలోని బాల్యాలోక్య తండాలో సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన బీఎల్‌టీ క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.10వేలు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి ఎలుగొండ మధుసూదన్ రెడ్డి ప్రధానం చేయగా వారి తండ్రి ఎలుగొండ గోపాల్ రెడ్డి చేతుల మీదగా టోర్నమెంట్ విజేతలకు అందజేశారు. అలాగే మండల పరిధిలోని ఇప్పపహాడ్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు మాజీ సర్పంచ్ దుబ్బ వనజ బాలస్వామి బహుమతులు, నగదును బహూకరించారు. ప్రథమ బహుమతి కొమ్మగోని సురేష్ గౌడ్ టీమ్‌కి రూ.10వేలు, ద్వితీయ బహుమతి మాదారం శ్రీశైలం గౌడ్ టీమ్‌కి రూ.5వేలు అందజేశారు. విన్నర్స్ టీమ్‌కి, రన్నర్స్ టీమ్‌కి యువజన కాంగ్రెస్ ఇప్పపహాడ్ గ్రామ అధ్యక్షులు జెట్టి హరికృష్ణ షీల్డ్‌లు బహుకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తండావాసులు, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని మంచాలకట్ట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్లో గ్రామ యువకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. మొదటి బహుమతి నవీన్ టీమ్, రెండవ బహుమతి శివాజీ టీమ్ గెలుపొందారు. మొదటి బహుమతిని వెయ్యి రూపాయలు, రెండో బహుమతిని రూ.500గా అందజేశారు.

ఉప్పునుంతల : సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ ఆటపాటలతో సంబురంగా జరుపుకోవాలని మండల పరిధిలోని రాయిచేడ్ గ్రామంలో యువత ఆధ్వర్యంలో సోమవారం స్థానికులు క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. 5 టీములు తలపడగా బుధవారం ఫైనల్‌లో జానీ వారియర్స్, జీబీఎల్ తలపడగా జానీ వారియర్స్ మొదటి బహుమతి దక్కించుకుంది.

పెద్దకొత్తపల్లి : మండలం వెన్నచర్ల గ్రామంలో మకర సంక్రాతి సందర్భంగా మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తన సొంత ఖర్చులతో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ.5వేలు సంధ్యారాణి, రెండో బహుమతి డి.లలిత రూ.4 వేలు, మూడో బహుమతి రూ.3వేలు హరీష్, కార్తీక్, నాలుగో బహుమతి రూ.2వేలు పావని, ఐదో బహుమతి వెయ్యి రూపాయలు డి.సువార్ణ అందజేశారు. అలాగే పోటీలో పాల్గొన్న 20 మందికి రూ.500 చొప్పున ఒక్కొక్కరికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ డి.బాలస్వామి, గ్రామ మాజీ ఎంపీటీసీ డి.రవికుమార్, మాజీ ఉప సర్పంచ్‌లు భీరం భాస్కర్ రెడ్డి, గడ్డిగోపుల పర్వతాలు, గ్రామ నాయకులు వి.బాలింగ చారి, బైరాముడు, జి.నాగరాజు, కారోబార్ భాస్కర్ చారి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.









నిజాన్ని నిక్కచ్చిగా రాసే పత్రిక నవ తెలంగాణ

- **మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్**

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నిజాన్ని, ప్రజా సమస్యలపై, బడుగు బలహీనవర్గాల వర్గాల హక్కుల కోసం పోరాటం చేసే నిజాన్ని నిక్కచ్చిగా ధైర్యంగా రాసేపత్రిక నవ తెలంగాణ అని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ విలేకరులు తమవంతు ప్రయత్నంగా నిజాన్ని సమస్యలను వార్తల రూపకంగా రాసి పత్రిక నవ తెలంగాణ అని అన్నారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు దేవరపాగా బాలస్వామి, ఎంపీటీసీ రవికుమార్, నవతెలంగాణ విలేఖరి భాను ప్రకాష్, బాలింగాచారి, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి ఉన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలోని నవతెలంగాణ నూతన క్యాలెండర్



స్థానిక ఎస్సై కే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల రిపోర్టర్ వట్టెం మహేష్ కాంగ్రెస్ నాయకులు ఆర్.మన్యం, గుడ్లనర్వ మాజీ సర్పంచి మల్లికార్జున నాయక్, బీఆర్ఎస్ నాయకులు లేట్ల అశోక్ కుమార్, భీమని కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు లేట్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

యువత ఆటలు, చదువు పట్ల శ్రద్ధ చూపాలి

- **మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్**



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

యువత చేతుల్లోనే యావత్ భారతదేశం ఆధారపడి ఉందని నేటి యుగంలో యువత చెడు అలవాట్లు దూరంగా ఉండి చదువు పట్ల ఆటల పట్ల ఆసక్తిని కలపరచి దేశానికి రాష్ట్రానికి గ్రామానికి పేరు పరిస్థితిలో దేవాలయం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ యువతకు సూచించారు. సంక్రాంతి సంబరాల సందర్భంగా వెన్నచర్ల, నక్కలపల్లి పలు గ్రామాలలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటో పోటీల్లో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన చేశారు. అలాగే సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలకు హాజరై ఆయన బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తొందరపాటులో చెడు అలవాటులకు అలవాటుపడుతూ తల్లిదండ్రులకు, పేరు పరిష్కరణ తేవడం కోసం కృషి చేయాలని, యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తుందని నూతన పాఠశాలలు నిర్మించి అందరికీ విద్య లభించే విధంగా ప్రయ త్నిస్తుందన్నారు. విద్య ఎంత అవసరమో, ఆటలు కూడా అంతే అవసరమని ఆటలు శరీరత ఆరోగ్యాన్ని మేధాశక్తిని పెంచుతుందని యువకులు క్రీడల పట్ల చదువు పట్ల ఆసక్తిని పెంచుకొని చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. నక్కలపల్లిలో నూతన పాఠశాల నిర్మాణం కోసం, రోడ్ల నిర్మాణం కోసం అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ డి.బాలస్వామి, మాజీ ఎంపిటిసి రవికుమార్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు భీరం సుదర్శన్ రెడ్డి, గ్రామ వార్డ్ మెంబెర్స్ మొట్టే కుర్మయ్య, మొట్టే సుధాకర్, చింతకుంట భాస్కర్, గ్రామ పెద్దలు మొట్టే శేఖర్, బొల్లె ఈశ్వయ్య, కొత్త రవీందర్ రెడ్డి, కొమ్మూరు కృష్ణారెడ్డి, చింతకుంట ఆనంద్, టీచర్ కుమార శివ, కాళ్ళ స్వాములు, కుమార నారాయణ, మారటి సుల్తాన్, బండి భీముడు, మొట్టే చిన్నయ్య, వడ్డే రాంచంద్రయ్య, చింతకుంట శంకర్, కుమార రాజు, దాసారి శ్రీశైలం, దార బాల్‌రాజు, కబడ్డీ, క్రికెట్ జట్ల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు





నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలో, పరిసర గ్రామాల్లో సంక్రాంతి, కనుమ పర్వదిన వేడుకలను మంగళవారం, బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ దేవతల ఆలయ ప్రాంగణాల చుట్టూ ఎడ్ల బండ్లతో, వివిధ వాహనాలతో రైతులు, ప్రజలు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించారు. దేవాలయాల ప్రాంగణాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటింట గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబిచే సంక్రాంతి పండుగను ప్రజలు సంబురంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ అంటేనే మూడు రోజుల పండుగ రంగవల్లులతో వాకిల్లు అలంకరించుకుంటాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో అన్నదాతలు ట్రాక్టర్లను, ఎద్దుల బండ్లను అందంగా అలకరించుకొని ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేసి సామూహికంగా ఎద్దుల బండ్ల ఊరేగింపు చేపట్టారు. అనంతరం కుటుంబ సమేత పాలెం, గుడ్ల నర్వ వట్టెం, బిజినేపల్లి, వడ్డెమాన్ గ్రామాల్లోని ఆలయాలకు భక్తుల పోటేత్తడంతో భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. నంది వడ్డెమాన్‌లో నిర్వహించిన ఎద్దుల బండ్ల ఊరేగింపులో అపశృతి చోటు చేసుకుంది. చెన్నకేశవ ఆలయం సమీపంలో ఎద్దులు బెదిరి బండి అదుపు తప్పడంతో అల్వాల్ రెడ్డి అనే యువకుడు ఎద్దుల బండి కింద పడ్డాడు. బండిపై ఉన్న అశోక్ రెడ్డి ఎద్దుల బండిని అదుపు చేయడంతో ఎద్దు కిందపడి పోయింది. వెంటనే తేరుకున్న చుట్టుపక్కల ఉన్న గ్రామస్థులు ఎద్దును. అల్వాల్ రెడ్డిని ప్రాణాపాయం నుంచి కాపాడారు. ఖానాపూర్, బిజినేపల్లి, పాలెం, గుడ్లనర్వ మంగనూర్ తదితర గ్రామాల్లో ఎదుల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. లటుపల్లిలో సంక్రాతి పండుగ పురస్కరించుని మాజీ సర్పంచ్ హన్మనాయక్ స్మారక క్రికెట్ పోటీలు నిర్వహించగా పోటీల్లో పాల్గొన్న జట్లకు ఉచితంగా పూల్యానాయక్, గోవిందు నాయక్, శాంతి కృష్ణ నాయక్‌లు డ్రస్లను అందజేయడంతో పాటు ప్రైజ్‌మనీ రూ.50వేలు అందజేసి క్రీడాకారులను ప్రొత్సహించారు.

బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

- **జాతర వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు నూతన దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మంగళవారం మిడ్జిల్ మండల పరిధిలోని వెలుగొముల గ్రామంలో బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



దేవలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ దేవాలయంలోనే చేయాలి..

మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను స్వామివారి ఆలయ ప్రాంగణంలోని ఆవిష్కరించాలని.. స్థానిక ప్రజలు, భక్తులు తమ తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఊరుకొండ పేట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ మరో దేవాలయం వద్ద ఆవిష్కరించడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకముందు ఇలాంటి దుస్థితి రాకుండా ఆలయ సిబ్బంది, స్థానిక నాయకులు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు వాపోయారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్.మహేష్ స్వామి, దేవాలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణే షీ టీమ్స్ లక్ష్యం



- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గాని, మరే విధమైన వేధింపుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయ పడొద్దని, గృహ హింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్‌ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీ టీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్ర దించలేని వారు 8712670398 ఫోన్ నంబర్‌కు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

క్రీడల్లో రాణించాలి

- మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్



నవ తెలంగాణ - నారాయణపేట

క్రీడాకారులు క్రీడలలో రాణించి గ్రామానికి, జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకు రావాలని మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు ఆలుగడ్డ కాంత్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జాజాపురంలో కొనసాగుతున్న జీపీఎల్ క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గత ఐదు సంవత్సరాల నుంచి జీపీఎల్ క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అంతే కాకుండా ప్రతి క్రీడాకారుడు ఆత్మ విశ్వాసంతో స్నేహ పూర్వకంగా పోటీలలో పాల్గొని విజయం సాధించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడలు ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జేపీఎల్ క్రికెట్ నిర్వాహకులు ఆలుగడ్డ రవికుమార్, వై.వెంకటేష్, కే.లక్ష్మణ్, పీ.హరీష్ గౌడ్, పీ. శివకుమార్ గౌడ్, క్రీడాకారులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను..

సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ - మరికల్

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కొండన్న బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మరికల్ మండలంలో గురువారం నుంచి 16.01. 2025 నుంచి 20.1. 2025 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. 21.01.2025 నుంచి 24.01.2025 వరకు ఆయా తేదీలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీడీఓ సూచించారు.

ఘనంగా సంక్రాంతి పండుగ



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇండ్ల ముందు ముగ్గులు వేశారు. రుచి కరమైన వంటలు చేసుకున్నారు. చిన్నారులు పతంగులను ఎగురవేసి సంతోష పడ్డారు. ఒకరికి ఒకరూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపు కుంటూ ఆనందోత్సవాల మధ్య పడగను జరుపు కున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించి బహు మతులు అందజేశారు. అలాగే కాంగ్రెస్ మండల నాయకులు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకటి శ్రీహరిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి, ఓబులాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- కేటీదొడ్డి మండల యువ నాయకులు గాజుల కృష్ణారెడ్డి



నవతెలంగాణ - ధరూర్

క్రీడలతో మానసికోల్లాసంతో పాటు క్రీడాకారుల మధ్య ప్రేమానురాగాలు పెంపొందుతాయని బీఆర్ఎస్ కేటీదొడ్డి మండల యువ నాయకులు గాజుల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం కొండాపురం వాలీబాల్ టోర్నమెంట్ రెండో రోజు ఫైనల్ మ్యాచ్‌ను బీఆర్ఎస్ కేటీ దొడ్డి మండల యువ నాయకులు గాజుల కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరందరు మట్టిలో పుట్టిన మాణిక్యాలు అని,యువత గొప్ప ఆటగాళ్లుగా తయారు కాలవాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల అభివృద్ధి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ .నాగరాజు, హన్మిరెడ్డి, రాజు, ,రమేష్,స్వామి, కార్తీక్,పర్షమేనేజ్‌మెంట్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - గట్టు

క్రికెట్ పోటీల నిర్వహణతో గ్రామాల మధ్య సత్సంబంధాలు మెరుగుపడుతాయని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా. ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం తాటికుంట,కుర్తిరావుల్ చెరువు గ్రామంలో యూత్ అధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో .. సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ - గట్టు

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శృతిలయ కల్చర్ అకాడమీ వారు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకువెళ్లడానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట , గద్వాల్ , వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 30 రోజుల వేసవి శిక్షణ శిబిరంను నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో బోధన వృతి మీద ఆసక్తి గలవారు ఇంటర్ పాసై, ఆ పై స్థాయి అర్హత గల అభ్యర్థులకు వేసవి శిక్షణ శిబిరంలో పనిచే యుటకు చక్కటి ఉద్యోగ అవకాశం ఉందని, ఇందుకు ఈ నెల 19న ఆదివారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల గద్వాల్ నందు మీకు మేము పెట్టే చిన్న కనీస గణిత సామర్థ్య పరీక్ష పాసైన వారికి 15 ఫెయిలు నుంచి నుండి 20 వేల వరకు గౌరవ వేతనం ఇవ్వబడును. ఆసక్తి గలవారు మౌనిక -94499 85907 రంగ స్వామి 6301006166 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/ధరూర్

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల మండలం సంబంధించిన గద్వాల ఎంపీడీవో కార్యాలయంలో ధరూర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ నమూనా నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాటా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నికలలో సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకు ఇస్తామని చెప్పిన ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాల యంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నమూ నా మోడల్ నిర్మాణాన్ని తయారుచేసి రూ.5 లక్షలతో ఒక హాలు, బెడ్ రూమ్ కిచెన్, నిర్మాణం చేసి పేద ప్రజలకు కేటాయించడం జరుగు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500ఇళు కేటాయించడం జరిగిందని, ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇల్లుకు నమోదు చేసుకున్న వారికి త్వరలోనే ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసి వీటిలో అర్హులైన వారికి ఎంపిక చేసి మొదటి విడతలు వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగు తుందని, భవిష్యత్తులో కూడా మరి కొంతమందికి ఇండ్లు మంజూరు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగు తుందని తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. గద్వాల, ధరూర్ మండలాలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ నమూనా నిర్మాణానికి శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసా య మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జి వేణు గోపాల మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకట రాములు, ఆలయం కమిటీ మాజీ చైర్మన్ సతీష్, జిల్లా సర్పంచులు మాజీ



అధ్యక్షుడు మాజీద్, కౌన్సిలర్స్ మురళి, పూడూరు కృష్ణ, శ్రీను, సుధాకర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, మాజీ సర్పంచ్లు అశోక్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సత్యనారాయణ , విజయ భాస్కర్ రెడ్డి, వీరన్న గౌడ్ శ్రీరాములు, మాజీఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, దౌలన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్



ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఉరుకుంద, డి.ఆర్ విజయ్, రామన్న, గోవిందు, కురుమన్న, ధర్మ నాయుడు, దౌలన్న, నాగేంద్రయాదవ్ ,వెంకటన్న గౌడ్, ప్రవీణ్ , కేశవరెడ్డి నరేందర్, రెడ్డి, రఘు నాయుడు, కర్రెప్ప, వీరేష్, గాంధీ, సంజీవ్, రాజు, నాగార్జున, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

కొండన్న మృతి వామపక్షపార్టీలకు తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిజీ. వెంకట్రామరెడ్డి

నవతెలంగాణ - మక్తల్ /జోగులాంబ గద్వాల

తుది శ్వాస వరకు కార్మిక, కర్షక, ప్రజల పక్షాల నిలబడి పోరాడిన కమ్యూనిస్టు యోధుడు కొండన్న మృతి వామపక్షాలకు తీరని లోటని సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామరెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని దాసర్ దొడ్డి గ్రామంలో అనారోగ్యంతో సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న మంగళ వారం రాత్రి మృతి చెందారు. బుధ వారం కొండన్న భౌతిక కాయంను ఆయన సంద ర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పోరాడే వ్యక్తి కొండన్న అని ఆయన ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండి పోరాడిన వ్యక్తి అని ఆయన ప్రజలకు చేసిన సేవలు కొని ఆడారు. కొండన్న తన జీవిత సర్వస్వం ప్రజల కోసం దార పోసి పనిచేసిన త్యాగశీలి అని అన్నారు. పీడిత ప్రజల పక్షాన పోరాడారని అన్నారు. దోపిడీ రాజ్యం నశించాలని, కార్మిక ,కర్షక రాజ్యం సోషలిజం వర్ధిల్లాలని కలలుగన్న కొండన్న అని , ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి ఉద్యమాల నుంచే కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలకు ఆకర్షితులై, యువకులను చైతన్య పరచారని గుర్తు చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శిగా , ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి పనిచేస్తూ కార్మిక ప్రజా క్షేమం కోసం అంకిత భావంతో పనిచేస్తూ ఉన్న సమయంలోనే అనారోగ్యానికి గురై మృతిచెందడం బాధాకరమని అన్నారు. కొండన్న ఈకార్యక్రమంలో సీసీఐ(ఎం) జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్‌రామ్, పుంజనూర్ ఆంజనేయులు, అంజిలయ్య గౌడ్, సీపీఐ (ఎమ్ ఎల్) న్యూడెమోక్రసి పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సీపీఐ (ఎం) జిల్లా నాయకులు భరత్ కుమార్, మహేష్ కుమార్ గౌడ్, బాలప్ప, గోవింద రాజ్, జిల్లా నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన పోరాడే వ్యక్తి కొండన్న..

నవ కార్మికుల పక్షాన పోరాడే వ్యక్తి కొండన్న అని, ఆయన అనేకపోరాటాలు చేశారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గుర్తుచేశారు. మక్తల్ మండలం దాసర్ పల్లి గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా కార్య దర్శి కొండన్న అనారోగ్యంతో మంగళ వారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం కొండన్న మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు .

కొండన్న మృతి పార్టీకి తీరని లోటు ..

నారాయణ పేట జిల్లా సీపీఐ కార్యదర్శి కొండన్న అకాల మరణం సీపీఐ పార్టీ కి తీరని లోటని



సీపీఐ గద్వాల జిల్లా కార్యదర్శి బీ ఆంజనేయులు పేర్కొన్నారు . బుధవారం గద్వాలల సీపీఐ కార్యాలయం కొండన్న చిత్ర పటానికి సీపీఐ, ఏఐ ఎస్ఎఫ్, టీపీఎఫ్, ఏఐవైఎఫ్, ఏ ఐ టీయూసీ సంఘాలతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సంద ర్భగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జాతీయా నాయకులు డి రాము, టీపీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు సుభాన్, తదితరులు ఆయన సేవలు పోరాటాలను కొనియాడారు. కొండాన్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ కార్మిక సంఘం కార్యదర్శిగా అలాగే సీపీఐ రాష్ట్ర నాయకులుగా అనేక విధాలుగా పోరాటాలు చేసి సిద్ధాంత కోసం నిక్కచ్చిగా విలువలుతో పనిచేయడం జరిగిందనీ తెలిపారు. మార్క్స్,లెనిన్ నిజం పట్ల కట్టుబడి చివరి వరకు నిస్వార్థంగా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యార్థి నాయకులు లెక్చరర్ గంట పరేష్ బాబు , ఏఐవైఎఫ్ కార్యదర్శి కృష్ణ, భరణి, కిరణ్, కార్మికులు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

గొర్ల కాపరిపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గొర్ల కాపరి వెంకటేష్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురవపల్లయ్య డిమాండ్ చేశారు. బుధ వారం ఆయన బింగిదొడ్డి గ్రామానికి వెళ్లి కురువ వెంకటేష్‌నీ పరామర్శించి, సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ అయిజ మండలం బింగి దొడ్డి గ్రామంలోని ఉప్పరి వీరుపాక్షి అనే వ్యక్తి మూగజీవులపైన దాడి చేయడంతో రెండు పొట్టేలు మృతి చెందడం బాధాకరం అన్నారు. గొర్ల కాపరి కురువ వెంకటేష్, కుటుంబ సభ్యులపై దాడి, మూగజీవులపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కురువ సంఘం నాయకులతో కలిసి ఐజ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆ సంఘటన స్థలాన్ని పరిశీలించినప్పుడు అక్కడ ఉన్న పొలంలో ఎటువంటి పంట లేదు. ఆ పొలం గడ్డి తో ఖాళీగానే ఉంది. బీడు భూమిగా ఉంది అయినప్పటికీ వ్యక్తిగత కక్ష పెట్టుకొని నా పొలంలోకి నీ గొర్రెలు వస్తాయని



గొర్ల కాపరిపైనదాడి చేయడంతో పాటు మూగ జీవాలను చంపడం దుర్మార్గం అని అన్నారు. గ్రామాలలో అందరూ కలిసి మెలిసి ఉండాలని, ఈ రకమైనా గొడవలకు దిగి వ్యక్తిగతంగా పోవడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో గ్రామాలలో గొర్లను మేపుకొనే గొర్ల కాపర్లపైన దాడి చేస్తే ఖచ్చితంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. అనం తరం అయిజ పోలీస్ స్టేషన్ లో సీఐని కలిసి దాడి చేసిన వ్యక్తి పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని, ఆ వ్యక్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలి పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్య క్షుడు మత్తాలి, బజారి, రాముడు, పెద్ద రాముడు, పెద్ద నరసింహులు, తిపన్న, చిన్న నరసింహులు, తిరుపతయ్య, మదాసి మదారి కురువ సంఘం నాయకులు నరేష్, తిక్కయ్య, మధు,వెంకటేష్, గ్రామ సంఘం నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో సత్సంబంధాలు మెరుగుపడతాయి

- తెలంగాణరాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ దా. ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు

చేసిన ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. క్రీడా పోటీల నిర్వహణతో యువకుల మధ్య స్నేహబంధం పెరగడంతో పాటు ఆటల పట్ల పట్టుదల పెరుగు తోందని అన్నారు.భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి గద్వాల ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలని కోరారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమే, ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు,గెలిచామని గర్వపడవద్దు అని అన్నారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడి, ఓడి పోయినా ఓటమి వజయానికి నాందిగా భావించాలని పేర్కొ న్నారు.గత కేసీఆర్ ప్రభు త్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు. అంతకు ముం దు, బీఆర్ఎస్ నాయకులు క్రీడాకారులు, యువత వారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం ముఖ్య అతిథులను కమిటీ సభ్యులు, క్రీడాకారులు శాలు వాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయ కులు డి.శేఖర్ నాయుడు,రామకృష్ణ ముదిరాజ్, ఎస్. రాము నా యుడు, బొప్పల్ శ్రీనివాస్,తిమ్మప్ప గౌడ్,రాయాపురం వీరెష్, వీరేష్ గౌడ్, వెంకటన్న, పుణ్య మూర్తి, మధు గౌడ్, రాములు, లక్ష్మన్న, బడ్డేన్న, శ్రీను, మోహన్ గౌడ్, రామకృష్ణ, గట్టన్నా, సురేష్,ఐజ చిన్న, సామేలు, వినోద్ కుమార్, నరసింహులు, వెంకటేష్,నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతుల ప్రదానం..

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలము తాటి కుంట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా తాటికుంట ప్రీమియర్ లీగ్ సీజన్ 7 (టిపిఎల్) క్రికెట్ టోర్న మెంట్ నాలు గు రోజుల క్రితం ప్రారంభమై బుధవారం ముగిం పు కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ అంజనేయగౌడ్, గద్వాల బీఆర్ఎస్ సీనియర్ నాయ కుడు బాసు హనుమంతు నాయుడు పోటీ లలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదా నం చేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా పెద్దమధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి తాటి కుంట ప్రీమియర్ లీగ్ సీజన్ 7 క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ పోటీలకు బహుమతి దాతలు మొదటి బహు మతి మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్, రెండవ బహుమతి యువనేత డీలర్ ఓబులేష్ గెలుపొందిన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మధు, మాజీ ఉపసర్పంచ్ వీరేష్, గుర్రం బదేసాబ్, వెంక టన్న, కుమ్మరి శీను, ఓబులేష్, యువ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావనం ఫంక్షన్ హాల్ లో గద్వాల ఎం.బీ చర్చి సంఘం యౌవన సహజం నిర్వహించిన యౌవనస్తుల కూడిక కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాలలో క్రైస్తవ సోదరులను దూరంగా ఉండేవారు. కానీ ఇప్పుడు పదేళ్లుగా క్రైస్తవ సోదరులను సమానంగా గౌరవించడం జరుగు తుందని, ప్రతి గ్రామంలో చర్చీలను ఉండడం వల్ల పాస్టర్లు వల్ల ప్రతి ఒక్కరిలో మార్పు కనిపిస్తుందన్నారు. చర్చీలలో ప్రతి ఆదివారం ప్రతి ఒక్కరూ చర్చికి వెళ్లి ఆ యేసుక్రీస్తు ప్రభువుపై భక్తిశ్రద్ధలతో ఉండటం వల్ల గ్రామీణ ప్రాంతాలలో కూ డా ప్రజలు మంచి మార్గపు వైపు అడుగులు వేస్తున్నారన్నారు. యువత చెడు వ్యసనాలు, అలవాట్లకు బానిస కాకుండా భక్తిశ్రద్ధలతో చర్చికి వెళ్లి పాస్టర్లు చెప్పే వాక్యాన్ని వినడంవల్ల వారిలో మంచి ఆలోచనలు రావడం జరుగు తుందన్నారు. గద్వాల ప్రాంతంలో యువతకు స్ఫూర్తి నింపేందుకు యౌవ నస్తుల కూడిక కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ప్రాంతంలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హను మంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జెడ్పీటీసీ రాజశేఖర్ , నాయకులు ఉరుకుంద, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాయావతి జన్మదినం



నవతెలంగాణ -ధన్వాడ

బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహన్ కుమారి మాయావతి 69వ జన్మదినాన్ని నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధన్వాడ అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించడం, దానిని అమలు చేయడం కోసం తన జీవిత సమస్తాన్ని ధారబోసిన బహుజన యోధుడు మాన్యవర్ కాన్షి రాం మార్గంలో , ఆయన లాగే తన సమస్తాన్ని బహుజన సమాజం కోసం ధార బోసి బహుజన ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కావాలి రవి యాదవ్, మండల కో ఆర్డినేటర్ గుర్రం రాజు,నియోజకవర్గ నాయ కులు అరవింద్, మైనా రిటీ కన్వీనర్ సయ్యద్ మహమూద్, మండల కోశాధికారి జడల బాల్ రాజ్, సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్,బీఎస్పీ నాయకులు తిరు మలేష్, అజయ్ కుమార్, గోపి నాయక్, వెంకటేష్, తిరుపతి, రామాం జనేయులు, వెంకటయ్య, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను..

పటిష్టంగా అమలు చేయాలి : తహసీల్దార్

నవతెలంగాణ - క్రిష్ణా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలను పటిష్టంగా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని తహసీల్దార్ దయాకర్ రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ పంపిణీ నాలుగు పథకాలను ఇదే నెల 26న అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. దీంతో మండల అధికారులు గురువారం నుంచి ప్రతి గ్రామంలో పర్యటించి సాగు చేసి భూములకే రైతు భరోసా ఇచ్చే విధంగా భూమిలేని వ్యవసాయ కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇల్లు లేక ఖాళీ స్థలం ఉన్న నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు వచ్చే విధంగా ప్రతి అధికారి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా మండల అధికారులతో నాలుగు టీంలను ఏర్పాటు చేసుకొని ఈ నెల 16 నుంచి 20 తేదీ వరకు ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన లబ్ధిదారుల ఎంపిక చేసే విధంగా కృషి చేయాలని, ఎంపిక చేసిన లబ్ధిలాల జాబితాను 21 నుంచి 24 వరకు గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామసభలో లబ్ధిదారుల పేర్లను వివరించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో సుదర్శన్ గౌడ్, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి , ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

